R.No.M|3152. Estd. 1930
LICENCE NO. 14.

జమీందారు

THE ZAMIN RYOT
THE ANDHRA NATIONAL KISAN WEEKLY. NELLORE (S.I.)
సంపాదకులు: నెల్లూరు వెంకట్రామానాయుడు.

సంపుటం 18 సంచిక 3 | శుక్రవారం - 17-1-47 - నెల్లూరు. | వెల 0—1—6

కమ్యూనిస్టు కార్యాలయాలమీద పోలీసుదాడులు

14 తేదీన బొంబాయి, కలకత్తా, పాట్నా, యు. పి, పంజాబ్, ఒరిస్సాకమ్యూనిస్టుపార్టీ ఆఫీసులన్నిటిని పోలీసులు ఒక్కసారిగా సోదాచేశారు. అదేనెలంత్రితం కమ్యూనిస్టుపత్రిక పీపుల్స్‌వేర్ "అపరేషన్ ఎనైలేషన్" అనేవ్యాసం ప్రచురించింది. ఆవ్యాసం ప్రజాపరిషత్తు సవలంకాకపోతే వచ్చే ప్రజావిప్లవాన్ని అణచడమే మిలిటరీవారు అరోపించిన కార్యక్రమాన్ని అమలుపెట్టేందుకే కారణమట. ఆ వ్యాసానికి సంబంధించిన కాగితాలన్నీ ఆ ఆఫీసులో వున్నా పట్టుపడకపోయినా. పీపుల్స్‌వేర్ సంపాదక, ఉపసంపాదకులను, కలకత్తాలో మరియు ఒక్క మందిని, ఇంకా అక్కడక్కడా కొంతమందిని అరెస్టుచేశారు.

మహాత్ముని జైత్రయాత్ర

నాకాలీ దురంతాల చిహ్నాలన్నీ కళ్లకు కనిపిస్తున్నవి.

గాంధీగారి జైత్రయాత్ర నవఖాలీ కనిపిస్తున్నది. అనేకమంది కాంగ్రెసులు తిరిగి యింట్లనుపోయి పైన్యంగా కట్టై కనబడెత్తుకోవి యింట్లు కట్టుకుంటున్నారు. మొన్న పార్థనిసాను అనేకమంది హిందువులు నిర్వాసితులయినప్రదేశము సరిహద్దు. రాత్రిపూట హిందూస్థాన్ ప్రార్థనలు. పాటలు. విగ్రహారాధనలు వీరిరంపరి గాంధీగారికి వినవచ్చినవి.

గాంధీగారు 7 తేదీ ఉదయం మాసింపూరుచేరినారు. గ్రామములోనికి పోవుటకు కొన్నిగజాలు నాకు ముందు నుండి నడుచుకొనివచ్చారు. గాంధీగారికి స్వాగతమిస్తున్నట్లుగా అందరూ నిల్చున్నారు.

సాయంకాలం ప్రార్థనసమావేశానికి సుమారు 2 వేలమంది ప్రజలు వచ్చారు. కొనితాను నామస్మరణ ప్రారంభించేవరకు కొందరు ముస్లిములు వెళ్ళిపోయారు. తరువాత సమావేశ అయినందున పోయారనుకున్నాడుగాని వినాయకుని నామస్మరణ ప్రారంభించేవరకు పోయారనే తెలిసింది. రామనామస్మరణ గాంధీగారు పాడారో అదికనబడ్డారు గాని ముస్లిములు ఆల్పసంఖ్యాకులైన హిందువులు రామనామస్మరణతో సమావేశపోవడం చాల విచారకరము. స్వామివివేకాను రామనామంగాని, సమాజంగాని అంతాఒకటే. ఒకప్రదేశములో వివిధ మతస్తులున్నందున అందరూ ఒకేమతమును అనుసరించునవి విశ్వజనముండకూడదు. ఇతరమతములు సహించుటకే శక్తిరేకుండా యిక్కడ ప్రచారం జరిగియున్నది. అనవర్తచెప్పాడు. మనుగాంధీగారు ఉపన్యాసాలు కొన్నివద్యాలు కట్టించారు. దానితో పెళ్ళిన ముసలిముసలికొందరు తిరిగివచ్చారు.

రెండవసభలో

మరునాడు 8 తేదీ మాసింపూరునుండి 3 మైళ్ళ దూరములోని పశేపూరు వెళ్ళినారు. అచిలో ఒక గ్రామ ఉపాధ్యాయుడు గాంధీగారిని కొంతసేపువుండి నిర్బంధించారు. తనపొరిగంటా రెండుహిందూకుటుంబాలుమాత్రం వున్నవని. వారికేమాత్రం హానిలేదని. అనుచు ఆ పొరిగారికి ఉన్న గాంధీల సంగతే తెలియదని చెప్పాడు. పశేపూరు చరుకున్నపాల గాంధీగారు ఒకచిలో నివసించారు. ఇక్కడ గాంధీగారు పండితసహస్రర్ ఇబ్రాహీంఅతిథిగావుండినారు.

సాయంత్రం ప్రార్థనసమావేశంలో గ్రామ పేదసంఘంవారు అక్కడజరిగిన కల్లోలాల వివరాలను ఒక మహాకావ్యములో తెలిపారు. గాంధీగారు ప్రతి పూట మందిపిల్లి గ్రామగుడ్డావుంపిషయమై వచ్చారు. ఒక ఆర్యసమాజసభ్యుడు యజ్ఞోపవీతాన్నిగూర్చి ప్రశ్నించగా అది వున్నా లేకున్నా ఒకటే. దానివిషయమై ప్రచారమనవసరమన్నారు.

ఇక్కడ మొదట ముసలిముసలి అంతగా చెంతకు రావడం కనిపించలేదుగాని సాయంకాలంవరకు విరివిగా వచ్చారు. హిందు ముస్లిం సౌఖ్యతకు పాటుపడుట అను పూర్వ అధ్యక్షతను మాటయిచ్చారు. గాంధీగారిని యింతో ప్రేమించినందున వారికి తృప్తికలిగింది.

మూడవసభలో దాన్‌పూరా

జైత్రయాత్ర 8 వ రోజు 9 తేదీ పశేపూరు నుండి మహాత్ముడు దాన్ పూరా చేరుకున్నాడు. ఇక్కడ ఒక్కడే హిందూకుటుంబీయుడు. మైలింగ్ నాన్ ముసలాంగార్. వీరిలరవిగా గాంధీజీవుండినారు. సాయంత్రం ప్రార్థన సమావేశానికి ముస్లిములంతగానాచే. మైకులందోస్తుమాని ఉపన్యసిస్తున్నది

నాల్గవసభలో జగత్‌పూరు

10 తేదీ 4 వ రోజు ఉదయం రామ్‌పూరా నుండి పశేపూర్ చేరుకున్నాడు. ఇక్కడ ఒక మువలాను సమాధిని చూచారు. ఆమె కల్లోలాల సమయంలో తన తల్లి, తమ్ముడు ఇద్దరూ కళ్ళముందు చనిపోగా ఎలాగో ప్రాణాలనిలిపివేసింది.

ఐదవ సభలో లాంపర్

ఆయనవ రోజు లాంపర్ చేరినారు. ఊరిలోకి పోయేటప్పుడు వెంటవచ్చిన ప్రజాసమూహం ఒక మైలుదూరం వ్యాపించింది. హిందువులు ముస్లిములు కలిసివచ్చి గాంధీగారిని గ్రామంలోకి ఆహ్వానించారు. పూలదండలు వేశారు. కొబ్బరికాయలు ఇచ్చారు. వీరి జైత్రయాత్రలో ఇప్పటికి అంతటి మహామాధుర్యం లేనిది యిక్కడమాత్రమే

పరిణామ చౌధరిగారి అతిథిగానుండిరి. ఈచౌధరిగారే కల్లోలసమయంలో గూండాలను యెదుర్కొని అనేకమందిని రక్షించారు.

ఇక్కడనుండి 2 మైళ్ళకోవి కర్వార అనే పూరు యీ రోజే వెళ్ళినారు. ఇక్కడే ముగ్గురువ్యక్తులు హిందు ముస్లిం ఐక్యతకు పాటుపడుతూ వుండింది.

అక్కడనుండి ఐదుమైళ్ళ 8 వ గ్రామం పాహపూరు చేరినారు. కల్లోలం ఐదుమైళ్ళదూరంలోనే. కల్లోలంప్రజలు చంపబడిన 8 మాసాంబిడ్డను ఇక్కడ చూచి ముద్దాడినారు.

ధాన్యంధర పెంచవలెను

మద్రాసు ప్రభుత్వంవారు యీ సంవత్సరం విడ్డయించిన ధాన్యం ధరలు మెనుక అధ్యయిఅన్న కాలమునాటి ధరలకంటె తగ్గియుండుట శోచనీయం. రైతుల స్థితి అన్నులోశేలదని కొనబోతేకొరవి అను సామెతగావున్నది. తమ కష్టమంతా వీరేర్పు పడుచుండ కొందరెవ్వరో తమ కష్టఫలమును అనుభవించుచుండుట రైతులు కన్నులు గమనించుచుండి ప్రజాప్రభుత్వమైన నేటి మద్రాసు ప్రభుత్వం రైతులు కొనవలసిన వస్తువుల ధరలు తగ్గించుటకు తగినట్టే ప్రయత్నములు చేయుటంతా ధాన్యధరలను తగ్గించుటయా. మిల్లరాన్లు మొదలగు మధ్య దళారులను అనువగు నిల్లు నిర్మించుటయా రాం విమర్శనీయమైయున్నది. రైతులెల్లరు మన్నుకుంటే రాష్ట్రపరిపాలన హెచ్చించుటకు పూర్తి ఆందోళనచేయుట వారి విస్మృతకర్మమైయున్నది. ప్రతిగ్రామస్థులును బహిరంగ సభలందును, ఆహార కమిటీల సమావేశములందును దుష్ట తీర్మానములచేసి రాష్ట్రప్రభుత్వ ప్రకాశంపంతులుగారికిన్ని కేంద్ర ఆహార మంత్రులు గారు రాజేంద్రప్రసాదుగారికిన్ని పంపవలసినదిగా హెచ్చరించుచున్నాను. ప్రజాపాయులైన ప్రకాశం పంతులుగారి మంత్రివర్గము యీ రకం నిర్ణయం నువర్తింపజేయుట ధర్మము, నీతి, న్యాయము అని మనవి చేయుచున్నాను.

—గొల్లపాలి బ్రహ్మయ్య.

ఉదయగిరి అభివృద్ధిసంఘం

జాతీయ అభివృద్ధిసంఘ కార్యవర్గ సమావేశం గురువారం 16 తేదీ జరిగింది. పిలుపాటి వెంకటమ్మయ్యగారిని అధ్యక్షులుగా అగస్త్యభాగ సుబ్బరాయుడు గారిని కార్యదర్శిగ యెన్నుకున్నారు.

ఇంగేషా విషయములో గువ్వడి, కందనమూర్రు వగైరాచెరువులు మిడిల్‌టర్మ్ ప్రోగ్రాంలో చేర్చవలెనని సంతోషాన్ని వెలిబుచ్చారు. గంధిపాలెంప్రాంతమును మిడిల్‌టర్మ్‌లోచేర్చాలని, బూదవాడ, ఏనెంగుంట, శెట్టివమూర్రు, కిష్టంపల్లె, ఆచ్చనమూర్రు, ఉదయగిరి, తిమిదెపాడు, కొండారెడ్డిపల్లె, కవియంపాడు, రాళాయిపల్లి, కోలకలెర్వుపల్లె, తురకపల్లె, బంగారుపల్లె, బ్రాహ్మణపల్లె, మందాళ్లనాయుడిపల్లె, పర్వతాలందు, ఎరకొల్లు, అల్లంపాడు, మర్రిపాడు, దుర్గం (ఈపర్యాటక గ్రామాదులందును) వంటిగుంట, పావంపల్లి, వెంకటమ్మపేట: రాగిపాడు వగైరా(18 అక్షరాలారీ) వూర్లకు సంబంధించి కొత్తచెరువులు కట్టించమని, పాతచెరువుల మరమ్మతు చేయించమని కోరిరి.

పబ్లిసిటీవర్ ఇంజనీరు హెడ్‌క్వార్టర్సు ఉదయగిరిగా వుంచమని, ఉదయగిరి, వింజమూరులో రేడియో డాక్టర్లనుంచమని, ఇప్పుడుండే 4 అస్పత్రులుగాక యింకా 7 అనుపత్రులుపెట్టమని, మార్గదర్శకార్యములు చేయించమని, వంతెనలు నిర్మించమని, అల్లంపాడు బైరవస్వాం వగైరా 28 గ్రామాల్లో పాఠశాలలు పెట్టించమని, ఉదయగిరిలో హైస్కూలును, వెర్రపాడు, వింజమూర్రులో మిడిలిస్కూళ్లను పెట్టించమని,

దిద్రగుంటనుంచి ఆత్మకూరు, దుత్తలూరు, పామూరు, కనిగిరిమీదుగా కందుకూరుకు రైలు వేయించమని,

ఉదయగిరిలో టెలిగ్రాఫ్‌ఆఫీసు పెట్టమని, అప్పనమూర్రం, గొట్టిగుంటల వగైరా 10 గ్రామాల్లో పోస్టాఫీసులుపెట్టమని, ఉదయగిరి, కవియంపాడు హైస్కూల్లో కో-ఎడ్యుకేషన్ సొసైటీలుపెట్టమని,

6 మైలురాళ్ళ అస్పత్రులు పెట్టమని, ప్రతిరోజు రూటుబస్సు 8 ఐన్నుటా నడిపించమని, ఉదయగిరి, కనిగిరి, పొదిలి, దిర్సిలాలూకాలు ఒక రెవిన్యూ డివిజనుగా చేయమని ప్రభుత్వాన్నికోరిరి. —ఆర్యజనము.

నవజీవన వారపత్రికయింది.

ఇప్పటివరకు మాసపత్రికగావుండిన నవజీవన పత్రికను వారపత్రికగా ప్రచురించుటకు స్వీకరిస్తాను. అందరికిందరి. తెలుగువారు సంతోషించవలసిన విషయమే - తొలిసంచిక 5 తేదీ వస్తుంది. ——

పొణకా సుబ్బరామరెడ్డిగారి అస్తమయం

16 తేదీ శ్రీ కస్తూరిదేవి విద్యాలయంలో రెడ్డిగారి అంత్యక్రియలు కేవలం తగినమర్యాదతో పూర్వకంగా జరిగినవి.

పుణ్యాహవాచనము, సహస్రసామూర్యాపంచరం శ్రీ సోమం అప్పారావుగారి అధ్యక్షతన గీతాపారాయణ జరిగినది. కనకమ్మ, ద్రోణంరాజు లక్ష్మీనరసమ్మగార్లచే రచించి రమణమహర్షి పాటలవారికి సమర్పించబడిన "నైవేద్యము" "శ్రీరమణస్తవము" అను గీతములు వెంకట్రావుగారిచే ఎడబెంబెను. శ్రీ దుర్గా మల్లిహ్మాగార్లు, హనుమద్రామారావు వుద్యోగ పాటకర్మలంచే ఇద్దరుగురు దేహక్రియలు గూర్చి ఉపన్యసిస్తూ అవక్కాలంలో కనకమ్మగారు అవలంబించవలసిన వైర్యమునుగూర్చి మాట్లాడినారు. ఈ కార్యమునకు పురప్రముఖులు వెడవారు వచ్చినారు. సాయం 5 గంటకు అనేకాలోగల అన్ని హైస్కూల్స్ పిల్లలు సంతాపము తెలియజేసినారు.

—మా. వి.

మాధవదాసు చరిత్ర

తెలుగుమంత్ర హరికథ

రచయిత: బ్రహ్మశ్రీ వీలి వీరరాఘవదాసుగారు

బలమైనముద్రణ. పరిశుద్ధమైన పాలవంటి కాగితం. వెల 14 అణాలే కాపీలు తక్కువగా నున్నవి. వెంటనే విలువమకుడి.

వి. వి. నాయుడు & సన్సు
బుక్‌సెల్లర్సు — పబ్లిషర్సు
బ్రాంబిరోడ్డు నెల్లూరు.

టీచరు కావాలి

హైయ్యరుగాని పెరండరిగాని ట్రైయినింగ్ టీచరు ఒకరు కావలెను.

వివరాలకు:—
సెక్రటరీ, సంఘమిత్రోద్యమ,
పెండోరు - అనంతపురము
(పయా) వెంకటగిరి తపాలా.

"మీ తోటలకు ఎరువు"

మద్రాసు ప్రెసిడెన్సీలోని పశువుల దొడ్లలోని వాటి ఎరువుపై క్రయానికి వస్తుంది.

వివరములకు
వీరంటు:— వై. వి. నారాయణరావు,
రోడు నెం. 241 కొనగోట — నెల్లూరు.

గూడూరులో
ఇండస్ట్రియలు అమ్మకము.

1. ఎలక్ట్రిక్ విద్యుత్తు, ఎలక్ట్రోప్లేట్ బంగారుపూత గవర్నమెంటు వింగాడి స్టాంపుకిలను దిగుమతి. ఒక అంకెలకు రు 25 లు పైన Offers (ఆఫర్సు) మాత్రమే ఆహ్వానించబడును.

3. యస్. మునియార్, అత్యాసేల్,
92 నెం. క్యాగరాయరోడు
క్యాగరాయనగర్ - మద్రాసు. 17

మనవి

ఆనందసుధ సమస్త వ్యాధులకు 5 రూ॥ సీసా రు 3—0—0.

ఆరోగ్యసుధ కమ్మత్తెగ నివారణ వ్యాధులకు మహిమలుకల 80 మాత్రలు రు 4—0—0.

స్త్రీసుధ స్త్రీల సమస్త వ్యాధులకు 80 మాత్రలు రు 4—0—0.

Note:- మా 250 రకముల మందులను మా గ్రంథములను మావద్దను మా ఏజంట్లు అందరివద్దను ఎల్లప్పుడు సిద్ధముగా నుండును.

డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి యమ్. యస్. యమ్. బి. వై. (M.S. M. BY.)
శాకమంత్రి :: (M.S. M. BY.)

నమ్మకమయిన నగలవర్తకులు
గుండాల పేరారెడ్డి
రిస్సులబారు - నెల్లూరు.
మీకు కావలసిన నగలు సిద్ధముగా తయారు చేయబడి యున్నవి. వేసవి ఆర్డరుయిస్తే వెంటనేపంపి యివ్వబడును.

కాకర్ల కామేశ్వయ్యగారి
పక్షవాత నివారిణి డిపో.
మా "భువనేశ్వరి గుళికలు" (రిజిష్టర్డు)
పక్షవాతం, తుర్రవాతం, వణుకు, తిమ్మెర్లను త్వరలో గ్యారంటీగ తరుగును. దీని కాకర్ల కామేశ్వయ్యగారి పోటో ట్రేడ్‌మార్కుగల పొట్లము మాత్రమే వారుడు. ఇంతకు మించి నది ప్రపంచములో లేదు.
5 రోజులకు పొట్లముల వెల రూ. 1—0—0.
ప్యాకింగ్ పోస్టేజి ప్రత్యేకము.
కాకర్ల వెంకటప్పయ్య.
నేటివ్ డాక్టరు, పక్షవాత స్పెషలిస్టు.
188 కాకర్లవారిపేట. నెల్లూరు.

శుభకరము
రత్నసరుమిలేవ్యాం
ఆంధ్రదేశ
మునందు మొదటినుండియు
ప్రసిద్ధికెక్కినది.
రత్నేశ్వర పార్టీసు, రాజమండ్రి.

జమీందారు

వ్యయ. పుష్య. కృష్ణ - ఏకాదశి
17—1—1947 :: శుక్రవారం.

బీహారు - బెంగాలు

—///—

బెంగాలులో నవఖాలీలో జరిగిన ఎన్నో వెంగెన్సు, గాంధిమహాత్ముడు నిమ్నజాతులతో 78 ఏండ్ల ముసలితనంలో పాదాలు వుండ్లు పడేటట్లు తిరుగుచూ హిందూ—ముస్లింజాతుల మధ్య సఖ్యతను గూర్చును తపమాచరిస్తూ శిక్షత్ నవఖాలీలో తిరుగాడుచున్నాడు. కాని హిందువులలో విశ్వాసస్థైర్యాలుగాని, ముస్లింలలో సహనంగాని ఇంకా రాగు గా యేర్పడక పోవుట సంతాపకర విషయము. ముస్లింలలో చాలమంది మహాత్మునికి స్వాగత మిచ్చి సహకారము చూపుచున్నారు. శ్రీలు అరరిస్తున్నారు. కాని హిందురక్షణకు హామీ ఏర్పడుటలేదు. దౌష్ట్యం ఇంకను అసహాయులపై నెరపబడుచునే యున్నది. దుండగీండ్రు చంపుట చెరచుట దోచుటను మానుట లేదు. గాంధిమహాత్ముని దివ్యసమక్షము పోకరి తనాన్ని కొంత మెత్తపరచినను బెంగాల్ ప్రభుత్వ సహకారం లేనంతవరకు యీఫలితం పొందుకొనిపోలేదు. ఏమి దుర్మార్గంచేసినను ప్రభుత్వం శిక్షించదనుభావం దుర్మార్గులలో వున్నంతవరకు గాంధీజీయాత్ర ఎట్లు సఫలత నొందగలదు? దౌష్ట్యాన్ని ప్రోత్సహించను దుర్మార్గులింకను దండింపబడక పోవుటేగాక అరెస్టుగూడ చేయబడలేదు.

దీని దుష్పరిణామవల్లనే నవఖాలీలో యింత వరకుగూడ దుర్మార్గం నమసిపోలేదు. దివరకు మచేకస్వవిలాసిని అవహరించుకొని పోరడం కొన్నారు. అధికసంఖ్యాక ముస్లింలు సహకారం చూపుచున్నను, ప్రభుత్వ ఉపేక్షవల్ల, ప్రభుత్వం శవ రక్షక - దండన దర్మాలమానుకొని నందు వల్లను గాంధీజీ క్రమ ఉందిపుంది వ్యర్థ అగుచున్నది.

బెంగాల్‌ముస్లిం సహనం నేర్చుకొని గాంధీజీ ప్రార్థనలకుగూడ పోవుచుంది మరిక ఒకవారు కామధ్యానసమయంలో కొందరు జేరిపోయినా రంటే, పరిస్థితులు పట్టుకొనిపోవుట లేదు యిప్పుడేక మరల కలయబెట్టినదా? అను సందేహం కలుగుచున్నది.

దీనికి భిన్నదృశ్యంగా బీహారు చూచండి! అల్లరులు విశ్వాసఘాతంగా అణచివేయబడినవి. దుండగీండ్రు అరెస్టు చేయబడినారు. దీనివలన హిందూ చిత్తంలో కాంగ్రెసువల్ల విశ్వాసం అంకురించినను కాంగ్రెసు ప్రభుత్వం పెనుకాడ లేదు. తన ధర్మమును సాగించుచునేయున్నది. శాంతిదూతగా - నరిహర్దుగాంధి - అబ్దుల్ గఫూర్ ఖాన్ బిహారులో సంచారంచేస్తూ, ఇరు పక్షం విశ్వాసానికి పాత్రుడగును. దేశంలో శాంతిని నెలకొల్పగలుగుచున్నాడు.

ఒకవేళ, తిన్నా - తీసు ఇంకను అల్లరులనే కోరేవక్షంలో లెక్కలయాచకొనుట మేలు! వెనకాలిద్దుకొనేవరకు కొంటాయి తప్పిపోల్లు సాగుచుంటునేమో! కలకత్తా - బీహారు - యు. పి. (పుట్‌ముక్తేశ్వర్) కొంటాయి (ముఖ్యంగా కొలాబ)లలో, తమనాయకత్వంక్రింద ముస్లింలు ఎంత నమ్మవలివారో అ నాయకులకు తెలియక పోలేదు. కాబట్టే కాబోలు నివిధవార్ మాటలు నందగించివిని హిందువు పాత్రికులై తీసుపై. వరుగెత్తితంత వరకు పాగిన యీ మాటలు, ఆత్మరక్షణకు వి ఉ ప ది శ శ్వాత సాగ తని యిన్నిసు ఉత్పాదైంది. అంతకంటేహామంటే 55 పాళ్ల ముస్లింలు 15 పాళ్ల ముస్లిమేతరులతో

సమాలోచనము

పాకిస్థానము - అరబు దేశము

ముస్లింలకు పాకిస్థానము కోరడం, మంచి మంచి ముస్లిం ప్రదేశంతో కలిపుటేమి అని, దీగువాయిలు రాదినారు. కాని, యీ ఆదర్శం జాగ్రత్తగా మరుగుపరచుకుంటుంటే కర్మించి. నేడు మరియొక వ్యక్తి దీనిని ప్రకటిస్తున్నాడు. 1914-18 యుద్ధసమయంలో బ్రూనుబోర్డ్ రాష్ట్రం ఏర్పడిన అరేబియన్ నాయకుడు పాకిస్థానీకి ఒక పథకాన్ని రచించేయుండినాడు. ఇతను బర్కీలో మాట్లాడుచూ, మధ్యప్రాచ్యంలోవున్న ఇస్లాం దేశాలన్ని కాకతదేశంలోనున్న పాకిస్థానీకోగూడ ఒక పథకాన్ని చేరవలెనని, దానికిగా అరబ్బులు యత్నించవలెనని రాదినాడు.

మొన్న తిన్నాగారు కెయిరోలో చేసిన వాగ్ధాటి దినాల పరిశీలనగా పాకిస్థాన్ ఇంకా చేర్పబడి యుండవచ్చును. ఇకి ఇప్పుడు గూడ తిన్నాగారు పాకిస్థాన్ వస్తే స్వరాజ్యం వస్తుందన్నమాటకు అంతరార్థం తీసుకుంటారేమో!

అసలు అమీర్ అబ్దుల్లాగారి ప్రణాళికను విమర్శిస్తాం. మధ్యప్రాచ్యంలోవున్నముస్లింలందరు అరబ్బులుగారు. తురుష్కులకు వీరికి పూర్వం పరిచయ లేదుగదా. ఇప్పుడు ఇస్లాంకు భిన్నంగా దిద్దుకొని తిరిగివున్నటర్కీకి ఏరితో ఎట్లా పొందుపొసగుతుంది పాలస్తీనాకు అపహరుడు తాని - సంస్కృతులలో అరబ్బులకు ఎంతో భిన్నము. ఇంకా షియ్యాలగు ఇరాన్ మరందోగూడ పొత్తుగలియదు. క్రిస్టాన్ని క్రైస్తవీకరంచేయుటకు పాలస్తీనంలో యూనులు పాడుకొని పోతున్నారు. వీరు ఇస్లాంప్రచారంలో - అరబ్బులతో ఎట్లా కలవంకాగలరు?

కేంద్రప్రాంతక్రింద ఉండకూడదనున్న ముస్లింలిగు. కన్నా యీ విదేశీయుల పాలనక్రిందకు అర్థుల ఎట్లా రాగలరో తెలియబడుచున్నది. అరబీయముస్లీంలు మతంలో కలిసిందనా జాతిలో కలిసిందరు - యెందు కంటే మారికి 88 మంది పూర్వం హిందువులేనట్టి అరబ్బులలో క్రైస్తవులుగూడ వున్నారు - ఇక అల్పసంఖ్యాకులైన యీ క్రైస్తవులు, ఇస్లాం ప్రదేశమంతా ఒకటైతే అందుకువగలరా?

తిన్నాగారి యీ అదర్శాన్ని మనిమలోపెట్టుకొని, ఒకవ్యక్తి పాకిస్థాన్ — 30 కోట్ల ముస్లింలు ఒకటైన — ఇపాము - టైకి - బర్మా మొదలగు దేశము లందలి కొన్నులు — హిందువులు తుమారు 120 కోట్లు ఏకమై, ముస్లిం దౌష్ట్యాన్ని ప్రతిమనేందుగలరని ఎత్తి పొడిచినారు. పైభాగము కాలిపాలేస్తామంటే అవ్యక్త పైన హిందువు — నేపాలరాజాను అడంది హిందూ దేశానికి పాత్రమాత్రంగా చేయాలని కోరినారు.

వివరము పాకిస్థాన్ యుద్ధార్థభావం ఉయుదువిడింది.

బర్మా రాయబారం.

హిందూదేశాన్ని నరికివేయకపోతేనే నరికివేయను గాలోడు, బ్రిటీషుప్రభుత్వం బర్మానాయకులను వంత్ర దీపంగా అందిగా పిలిపించుకొని రాయబారాలు ప్రారంభించింది. ప్రథాని అట్లీ ప్రారంభోపన్యాసంలో బ్రిటీషు రాజరికి అంతరాలైన శేనిపూతమాలను శ్రీరంగనీతుల పలికినారు.

బర్మానాయకులు సంపీదావంతో - స్వరాజ్యప్రకటనకు అధికారులను అందజేసినారు. ఇంతవరకు స్వరాజ్యగమనాన్ని అడ్డగించను. వారికి పరిపూర్ణ గలిగిన కక్షులు గోచరించకుండా వున్నవి. మేరా పదులు బ్రిటీషువారు బర్మా ఆశయాం నిరోధించను పేదిమొత్తులు ఎత్తులతో దూరదర్శనిపిస్తున్నది.

భారతదేశానికి జరిగినవలే బర్మాకుగూడ జరిగిన అందు ఆశ్చర్యపడుటకులేదు.

వెల్వారు వుబ్బళ్లు

గుడ్డలపంపకం

"గుడ్డలపంపకవిధానం చాలాఅధ్వాన్నంగావున్నది. "చరువపేయగా ఉన్నమంటిపోయి" నన్నట్లు రేషన్ కార్డులంట్టి ఫలానా నెంబరుమొదలు ఫలానా నెంబరు వరకు, ఫలానాదుకాణము అని యిదివరలో ఏర్పరచిన లిస్టింగువల్లకే కొంతమెరుగ్గావున్నది. కొన్ని దుకాణాలు ఏర్పరచి వాటికి వార్డులుమొత్తంగా లింకు చేసినందువల్ల చాలావత్తిడి, చాలాఅలంకరణగింది.

అవుడా మొత్తంమీద కరీంనగరంగల ఏకొద్దిమందికో ముందుముందు మంచిగుడ్డదొరకడం, మిగతవారికి యేమీదొరకకుండాపోవడం, అరవా దొరికినా పొరుగోళ్లు అడిగినవారికు దొరకడం జరిగింది.

రేషన్‌కార్డులలో ఒక దుర్మార్గం అమలుకున్నది. నోరుతెరచి పేదవారికార్డులు అవామత్తుగా తీసిపెట్టు కొని వాటికి తాము గుడ్డతెచ్చుకోవడం హేయ్యగా వినవస్తున్నది.

ముస్లిములు పండగకు, క్రైస్తవుల పండగలకు ప్రత్యేకకోటాలు వేసి, హిందువులపండగలో వేసిన కోటాను అందరు వంచుకోవడం అన్యాయంగవ- మొత్తంమీద బట్టలలో సగంమందికిగూడా సరిగా గుడ్డదొరకడంలేదు. దుంతో ఒకంత రేషన్‌వద్దకి పోరాడవలెనని తిన్నా కాగా అర్థంచేసుకొంటే యీ వాగుడు తుండతాండు.

బ్రిటీషు ప్రభుత్వం తీసును తమకు ఉపయోగ పరివేంతవరకు ఉపయోగించుకొని భారతజాతి యతకు అపకారంచేసింది. ఇప్పుడు మరల వేపెడ్ కాంగ్రెసు అవసరి 6 శేరి తిన్నానికి తప్పనిసరి. రాజ్యాంగ పరిషత్తులో చేరకపోయిన కేంద్రప్రభుత్వంమంది ఇ యు ఉ ని పొమ్మని తీసుకో తెప్పించల్లు మారనట కనిపిస్తున్నది. ఇది ఉత్పరిమ్మా! ఇప్పుడైనా తిన్నా నిజం తెలుసుకొని, దేశాన్ని శాంతివరకి స్వరాజ్య సంపాదనకు సహాయపడుతుగాక!

అనుభవజ్ఞులగుంటే ప్రస్తుత పంపకవిధానం అంగట్లో వాళ్లు బ్లాక్‌మార్కెటింగు చేయుటకి, నోరుగల్లవాళ్లు తిన్నవాళ్లు సంపాదించుకోవడానికి, పేదాటక్కి పత్రకాలకంతో దాచడానికి అవకాశమౌతున్నది.

వల్లెటూళ్ల గుడ్డపంపకం మరీ అధ్వాన్నంగా వున్నది.

దక్కెరపంపకం మొన్నపండగకు అరవంపెక్కిత యిచ్చారు. అతినవ కోడిరామమూర్తుబదవ్వ తక్కిన వాడు ప్రొద్దస్తం కాదివుండీగూడా వ్యర్థగా చెంతో చుంది తిరిగిపోయినారు. అవిద్యమేమీలాగాలేదు.

రక్తపత్రం రాదు.

యాత్రిగేషణామంత్రి రక్తపత్రాలంగారు రోజు సరిగ్గా లేవడాన యీవెంతో వెల్లూరు ప్రోగ్రాం లేదట.

జూలం

14 శేది ఉదయం స్యానింగులో నడుగుపెడు మందివచ్చే జరగ అజాబు. తమలపాకుల వాండ్లను దెరిచింది రిక్కెట్లు కలెక్టరు కొన్ని అతుంచు వచ్చి అతేకారు. ఒక మనలామెమ తాన దుర్భాషలు మాట్లాడినారు- ఆ పొత్తి తిర్యోగి.

ఇది ప్రజా ప్రభుత్వం. పాతవాసనలు నదలకుంటే యిక చాలంలేదు. కైత్యే అధికారులుగూడా ప్రభుత్వములో ఒక అంగమే. ప్రజలను అదరించుట, మర్యాదగా చూచుట, యాత్రికైనా వారు చేయుకోక పోతే కాలం కత్తిరించి వేస్తుంటినుమా!

ఈ కాలంలో పోలీసు తోక్యం వుండకుండ, మనవి అవిధేయకార్యం. దీనికి తెరలు దిగిపోవు; అతిశయోక్తియైంది. అన్ని రకాల తిర్యోగులు మార్యాద పెరుగుదు చూచేపోతే గుర్తుగూడలేరు

* * *

14 శేది రాత్రి పెంబలు పైన తమయిలో ఒక రిక్షావాళ్ళ యుద్ధజరిగినట తన్నాడు. వివరించ దోశి కాన్‌స్టేబిలగారు ఒక అనవిధేయకార్యం చెసిన వారుచేయలేదట. అందుకు రిక్షావాడికి ప్రాయశ్చిత్తం! ఈ వివరమంతా కావాలంటే తెలియ తీసుకుంటున్న

—కొనసాగింపు 5 వ పేజీలో.

నైజాము రాజ్యములో ★ ★ నేటివాతావరణము

— లోకనందాని —

నెలకుదేశములో రెండుమాటలు అందరికీ తెలిసినవి. 1 రంగము. 2 నైజాం. రంగము అనగా రంగూన్. లేక బర్మా. నైజాము అనగా దక్కిన్ హైదరాబాదు రాష్ట్రము. అనేకమంది రంగూనెళ్ళి నైజాంవెళ్ళి విశేషంగా అర్థించినవారున్నారు. కాని రంగూంలోని జనము. నైజాంలోని జనము మా తీరు వేరైనందున వారికేలాగు కలిసిరాకపోయినది. నైజాములో పొరుగుంటి పాలనలో పట్టబడ్డవారైన తూర్పుదేశపు వారికి రక్షణా రక్షణలూ కూడ్యం.

నైజాము రాజు పోరీసుకాళ్ళం. ప్రపంచములో నాగరికరాజ్యాలన్నీ మొదటి పోరీసుప్రభుత్వాలు ప్రజాస్వామ్యంగా పరిణమించి అన్నాహారాలు కల్పించుట, నౌకరి ఇప్పించుట, ఆరోగ్యాన్ని కాపాడుట, రక్షణ చెప్పించుట, ఇలా కనీస సౌకర్యములు కల్పించుట, ఇవన్నీ తమకార్యక్రమంగా ఆయా దేశాలు పరిపాలనాపరిధిగా పరిగణించుట, అవసరమైపోయింది. అయినప్పటికీ నైజాములోమాత్రం పోరీసు రాజ్యపు రుచారాలం అంతంకాలేదు.

కొత్తగా దివాలాఅయిన నిజామ్ మీర్ ఉస్మాన్ అలీ నైజాంరాజ్యాన్ని అధునిక ప్రభుత్వంగా అనగా ఇప్పటికాలానికి తగిన ప్రభుత్వముగా చేయుటం తన సంకల్పమని చెప్పకుండినారు. ఈయన అధికారం లోనికి వచ్చినవెంటనే నైజాంలోని గందరగోళము ఒకకొలిక్కి వచ్చినది. ఈయన అధికారంలోనికి రాక పూర్వం అక్కడ తుండిపడినంత ద్వేషములు ఏకరం చెప్పిరోయి అవిరామముగా జరిగియుండవచ్చును. కాని ఈయన పాలనలో అవస్థమతములో సామాన్యజనానికి రక్షణ లభ్యంకావనే చెప్పవలెను. ఈనంస్థానములో దివానులు రాజ్యముచేయుచు, పోలీసులే యెక్కడికక్కడ పరిపాలన సాగిస్తారుగనుక దివాన్ దివానులు తెలియకుండానే ఎన్నియోఘోరములు జరుగవచ్చును. తెలిసినా అతడు శోక్యము కల్పించు కోలేక పోవచ్చును.

ఈయనపాలనా ప్రారంభమైనతరువాత హిందూ పిల్లపెళ్ళాలయినాకి ఒక గొప్పమొత్తమును నవాబు గారు పితాళమిచ్చినారు. నవాబుగారికోరికలు మత పాలనకన్యమును గురించి ప్రత్యేకముగా ఏహారంగ పునర్వివాహములకొన్ని యిచ్చినవి. ఇటువంటివిమత మార్పులకొన్ని జరిగినవి. అయినను కల్లోలము కొంత రల్లారి, సంస్థానమువారు ప్రసాదించిన సంస్కరణల ప్రారంభోత్సవమునకు ఏర్పాట్లు జరుగుచున్నట్లు వినికి, నైజాము పరిపాలకులు ప్రజలలోనికల్లా మొదటి తరవంతులని ప్రతీతి. ఒక కోటిరూపాయలు అరాజకత్వం ఉండుటనకు ప్రతిఫలి అర్థపెడరాదు. సంస్థానమునకు వచ్చేఆదాయము రూపాయ 15 కోట్లు. అందులో సుంకములవల్ల, పొగాకువల్ల యిత్యాదులవలన రూపాయ 5 కోట్లరూపాయలు వసూలవుతుంది. భూమిశిస్తు 3 కోట్లరూపాయలకు పైగావుంటుంది. యితరమైన పిల్లరమల్లరవసూలు జాగీరుదార్లువెళ్లించేది అంతాకలిపి మిగతాసొమ్ము వసూలౌతుంది. యీ సంస్థానంలో సామాన్య ప్రజలపైన ఉత్తరిఅమితం. ఇక్కడి నూటికి 87 గురు దరిద్రులు, చదువురాని వారు. రెండుమైళరములు మాగాణిపొలంగల రైతులు లేక 10 మైళరముల మెట్టపొలంగల రైతులుమాత్రం పికి అప్పులు పిస్తులు మామూళ్లు అన్నిపోను విరంగా మిగిలేది సాలుకు రు 25 లు. ఆరోగ్యపరి సంస్థానములో అప్పులయ్యేది తలకు 7 రుపాయలు (పైమాటలో ఆరోగ్యపరి తలకు రు 0—8—2 లు అప్పులపుడుతున్నది అని చెప్పవేసినారు.) నైజాము రాజ్యములో వత్తిపేదలుండు కూలిమజూరీలనుమరి బాంధవలెను. 1942 వంతులో నైజాము సర్కారువారు ఇస్తిరిమిషన్ యిచ్చారు. అందుకుగాను కృతజ్ఞత చెప్పుటకై ఒకపక్షి ఏర్పాటైనది అదిగూడా నైజాము లోని పోలీసురాజ్యం ఏర్పరించింది.

హైదరాబాద్ స్టేట్ కాంగ్రెసు సంస్థ 1938 సెప్టెంబరు 8 తేదిన పుట్టింది. దానిని పిల్లవిరుద్ధంగా ప్రకటిస్తూ నైజాం సర్కారు జారీచేసిన తర్వాతనే 1938 సెప్టెంబరు 8 తారీఖునుండి స్టేట్ కాంగ్రెసు సంస్థను నిషేధించారు. అనగా సంస్థ పుట్టకముందే దానిపై ఆంక్షలు విధించారు. సంస్థానములోని పత్రికలు నోరువిప్పితే తంటాలు మత స్వాతంత్ర్యం పిలిచిమత రక్షణ కొరకై ఒక గొప్ప ధర్మము సాగింది. ఎనిమిదేండ్లు జైలుకు పోయినారు. ఆ తరువాత ఒక హెచ్చరికగా వ్యవహారము నడుపుకున్నారు. సంస్థానములో స్థానిక స్వపరిపాలన అనే మాట లేనే లేదు.

మొదటినుండి ఈ నాటి వరకు బ్రిటిష్ ఇండియా వల్ల ఈ సంస్థానం పరిపాలించు అవసరాలకు ఎప్పటికప్పుడు పరిపాలనా పరిధులను కొత్తకనికరించి చెప్పిన మాటలు వారికి వరిగా, వక్రంగా అర్థమైతే నైజాం రాజ్యం దాని వర్తనలు వెంటనే మార్చుకోవడం మంచిది. బ్రిటిష్ ఇండియా పోయేకాలంవచ్చింది. అందుచేత కాస్తవిరళంగా ఇక్కడివుంటే ప్రజల సహకారంతో కొన్నాళ్లు రాజ్యం చేయగల్గడం పార్యం. ఈ సంస్థానం ఇకమీద యేతీరుగా వస్తుందో చూడాలి. యేది ఎట్లున్నప్పటికీ ఆంధ్రదేశము ఆంధ్రులకు తెలంగాణముకోసమైతేనేమి, సంస్థాన ముక్తి కోసం ప్రజాస్వామ్యం కోసమైతేనేమి, మానవ మాత్రులను రక్షించే కారుణ్యభావంతో పైతేనేమి యిక మీద మొక్కువ క్రర్ద తీసుకొని నైజాం విషయములో నిరంతరం ఆందోళన చేయవలెను.

రామయ్యనాయుడు ధర్మసంస్థ

గూడూరులో గ్రిడ్డబారు రామయ్యనాయుడుగారు పరిపోతూ సుమారు 20 వేల రూపాయలకు పైబడి ఆస్తివంతా ఆఫారి కోర్టుహైస్కూలు పేరవిద్యార్థులకు జాతి మత విరక్షత లేకుండా ఉపకారవేతనాలు ప్రావిపాయ్యారు. ఈనెల 12 తేదిలో ప్రస్తుతమున్న పేరవిద్యార్థులకు 47 మంది పేరవిద్యార్థులకు 750/- ల హ్యాండరుసివ్వు యిచ్చారు. ఇక యీప్రకారం ప్రతి సంవత్సరం యిస్తుంటారు. రామయ్యగారు పోయినా వారిపేరు స్థిరస్థాయిగా నిల్చిపోయింది. కాశ్మీరమైన విద్యాదానం జాతి మత భేదం లేకుండా అందరికీ అనుగుణంగుంటుంది. ప్రతిసంవత్సరం యీ హ్యాండరుసివ్వుటా నిర్ణయించినట్లుగా వారి యార్మ్ము శిష్యవర్గమా. మళ్ళీసుంటే యిదే కదా!

—యూపిలి పార్థసారథి.

కార్యదర్శి - అరిపెంపుసంఘం.

తక్కువరం (గూ. తా.)

శేషా రిపైర్ షాపులోనుండి యేంటేంటో రెండుపేటలు ప్రకాశాన్ గుండెలుదీసిన ప్రత్యక్షమైనా ఇంకా పేపులేదు! మాకన్నా తెలియనివిలేవాపేరు!

—ఎ. వై.

ఇసకదామర్ల (ఉ. తా.)

మాకు శేషాషాపులేదు - యిచ్చేవుమాక్కాలేదు- గుడ్డింగోలాలేదు - ఈవంగరి మీరందరూ పిన్నారా!

—శ్రీరాములు.

గుండ్లకమ్మ ప్రాజెక్టు నిర్మాణం జరిగితే

29000 యకరాలు సాగగుతవి — 100 గ్రామాలు సుభిక్షంగా బ్రతుకుతవి.

—నాగినేని వెంకయ్య.

అధ్యక్షులు:— ఆంధ్రరాష్ట్ర జమీందారుల సంఘం.

ఈ ప్రాజెక్టును గురించిన ఆలోచనలు ప్రయత్నములు 1904 వ సంవత్సరమునుండి జరుగుచున్నవి. ఎన్నో స్కీములు ఆలోచించిన మీదట గుంటూరు, కర్నూలు, నెల్లూరుజిల్లాలు కలియు ప్రదేశములలో తంగిరాలవద్ద జలాశయమును గట్టి 39 మైళ్ళ పొడవు కాలువ తీసి 29 వేల యకరాలు సాగుచేయవచ్చునని 62 లక్షల రూపాయలు పట్టునని యస్టిమేటు తయారు చేసిరి.

దీనివలన ఒంగోలు దర్శి తాలూకాలలో సుమారు 100 గ్రామములు అంటే 330 చ. మైళ్ళ ప్రదేశము సాగగును. ఈసాగగు ప్రదేశము గనుపుల యినుక వేలు వగైరాదైనందున అట్టి మెట్ట పైరులు అగు భూములు తక్కువ మాగాణి పైరులు బాగా పండించునవి ప్రభుత్వపు ప్రత్యేక విపులాలుగూర వ్రాసిరి. ఎగువ దిగువ ప్రదేశములున్నందువలన గ్రామములో వున్న భూమి అంతా మాగాణి కాకుండు. గ్రామములో మెట్టమాగాణి భూములుండుట ఎక్కువ లాభకరముగదా. ఈ ప్రదేశములోని మెట్ట గ్రామముల నగలు జనాభా గ్రామము 1 కి 888 మంది వున్నారు. ఈ ప్రదేశమునకు పుష్కరమునందు కావల్ల జనాభా పెల్లా గ్రామముల నగలు జనాభా గ్రామము 1-కి 26 వందల మంది గలదు.

అర్థవలి పారవంతమగు భూములు మున్నగు వనరులు బట్టియే జనసంఖ్యలో అంత అధికమ్యా పేర్పడ్డది. అంతా యీ ప్రదేశములనుండి పెల్లా గ్రామములున్ను వెంగుళూరు వగైరా ప్రదేశములకు కూలికి వెళ్ళవచ్చుయున్నవారు అధిక స్థిరనివాసి పేర్పరచుకున్నవారు వేలకొలదిగలరు. తిండిలేకను యితర ప్రదేశములకు వెళ్లివచ్చులేకను వ్యాధుల సంఖ్య గూడా వారా అధికము. కేవలము వర్షము మీద యీ ప్రదేశములు ఆధారపడుచున్నవి. కావున జనములకు యీ తాలూకా పుట్టిల్లు. యీ పరిస్థితు లన్నియు ప్రభుత్వము అంగీకరించినపై

పై జలాశయము నిర్మించిన అచ్చట జనములు పారద్రోలబడుటయే గాక గవర్నమెంటు ఆదాయము గూడ అధికమగును. ఒక పిటీ తీసివేసిన నష్టి ఆదాయమేగాక యితర విధములగు నష్టములుగూడ వచ్చి గవర్నమెంటుకు ఆదాయము అధికమగును.

ఫైవర్ యస్టిమేటు 1919 లో తయారై ప్రభుత్వము ఎదుట యున్నది. 1954-55 లో నిర్మాణము ప్రారంభము చేయవలెనని యుద్ధానంతర ప్రభుత్వ స్కీము లో చేర్చబడియున్నది.

ఈ ప్రాజెక్టు వలన తిండిలేక అర్థాకలితో అనేక విధములైన వ్యాధుల బారలతోనైనా కృషిలేక చున్న లక్షల కొలది ప్రజలకు కడుపునిండా తిండి లభించును అంతా యితర ప్రదేశముల ప్రజలకు గూడ తిండి పుష్కలత్రిచేయగలదు. ప్రస్తుతము ఆహార కొనుగోలుకు గురియై కొరత వచ్చుచున్న ప్రజలకు అధికాహారోత్పత్తిచేయుటకు ప్రభుత్వము అమలుకు తీసుకువచ్చుచున్న స్కీములలో అదొక స్కీముగా తీసుకోబడినది. అందును గురించి ప్రజలు అడు రకతో యెదురుచూస్తున్నారు. దీని నిర్మాణము ప్రారంభించుటకు యీ సంవత్సరము బడ్జెటులోనే కొంత డబ్బు ప్రత్యేకపరచుటకు తగినంత ప్రయత్నము చేయవలసినదిగా కోరుచున్నాము.

సేహమువ్వడం, వెగ, వపాలు వ్యాధులకు. గ్యారంటీచికిత్స. క్యాటలాగు ఉచితము.
డి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు,
వి. రెడ్డి & కో., (రిజిస్టర్డు) 3ఆ
గోపాలపురం, తూ. గో. జిల్లా.
పయా తపాలు M. R. M.

జీవమిత్ర పిసా 1.8 రు. 1—8—0
పల్వసైన ఇంద్రియములను గట్టిపర్చి అలసి కాంతి వీర్యవృద్ధి పంథోగశక్తి నిచ్చును.
యస్. వి. శాస్త్రి అండ్ కో.
మువ్వవరం, పెరిచెర్లపోస్టు. (పయా) ఒంగోలు.

వర్మరంజన్
(రిజిస్టర్డు)
చర్మరోగములకు
చర్మరంజనీఫార్మసీ నెల్లూరు

మహాత్రిఫలాదితైలము
రక్తపోటు — నిద్రాభంగము — శిరోభ్రమ మనోదౌర్బల్యములకు.
కల్పాశ్రమము :: నెల్లూరు

విటా - అశోక
స్త్రీలపాలిటి వరప్రసాదిని
శ్వేత రక్తప్రదరములు, ఋతుకాలం, ఋతుక్రమము, మేనిమీద పొప్పి, విప్రదేశములు అలసిపోవుట, మొదలగు గర్భాశయవ్యాధుల రోగాల్ని అనిమ్మగా నివారించును
పెల పీసా రు 2-8-0.
సి. ఆర్. గోపాల్ బ్రదర్స్
బ్రాంచుడ్రగ్గిస్టు



ఉబ్బసానికి మందు కుదిరింది

ఇన్నాళ్లకి-ఈనాటికి

పురోహిత్ శ్వాసహరి: దీనిని వ్యాధిలక్షణము యందే వాడిన యెడల గట్టపడిపోవును పూపిరి ఆడకుండుట తగ్గిపోవును. అశక్తము కొంగును. శ్లేష్మశక్తి వృద్ధి అగును. బందువిచ్చేకొద్ది పూపిరి తిత్తులు బందపడి పుట్టుపడుచున్నారి మాయమగును.

శ్వాసహరి: (శిల్పపర్లం స్మోకింగుగింది) పుట్టుకను. కష్టమంగా శ్వాసపడుచుట. పురయం పూపిరాడుట తగ్గు. చిరకాలమైన బాధకొని యుండు రొమ్ముపిశము. వీటిని హరించును.

పురోహితులోకారిని అత్యుత్తమము (మెడిసిన్ స్మోకింగుగిల) శ్వాసహరి కొంచెము మిక్కిలి ఉపయోగకారిగానుండును.

3-8-12 రూపాయల ఖర్చుతో రు 3-8-0, 6-12-0, 10-0-0 ల మాత్రమే. అందరు కొనుగోలుచేసి వాడుకొనుడు. తయారుచేయువారు

డాక్టర్ పురోహిత్ ఫార్మసీ,
కొల్హాపూర్.



పక్షవాతమునకు

PARALYSIS CURE (Regd)

మా మందు అమోఘంగా పనిచేస్తుంది. అవ్యాధి వారమందే మిమ్మల్ని విముక్తులనుచేస్తుంది. రిగులు నివారణకరంచేసు. వారం మందు రు 1-0-0.

డాక్టరు కొమ్మా కేశవులు
(పక్షవాత స్పెషలిస్టు) - వంగోలు పనిచేస్తారు.

సుధాచంద్రిక.
"అన్ని రోగములు అద్భుతముగ తగ్గించును"
అన్ని రోగ్య రోగమును
శీఘ్ర సుఖము ప్రసాదించును.
రాజమండ్రి :: రాజమండ్రి.

వెల్లూరులో గొప్ప వస్త్రాలయం.
శ్రీ
దివాకర స్టోర్స్
క్రింకురోడ్డు. : : వెల్లూరు.

ప్రమేహభాస్కర (రిజిస్టరు)

మధుమేహ మూత్ర వ్యాధులు, మేహపొడలు, గ్రంధులు, వ్రణములు, కఠిమేహము, ప్రారంభమున్న మొదలగు వ్యాధులను హరించుటలో వజ్రాయుధము. గుణహీనమని రుజువుచేయు వారికి రు 100/లు బహుమానము. మూడేళ్లు లాగి ఉపయోగించవలెను. వెల (1వెల) 120 మా. రు 3—0—0 ల పోస్టుఖర్చులు వగైరా ప్రత్యేకము.

అడ్రస్:—విశ్వనాథ ఆయుర్వేద వైద్యశాల, ఒంగోలు.

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd.)
పిల్లల లివర్ & స్ప్లీన్ వ్యాధులను నివారించును
డాక్టర్ పిల్లా పాపయ్య పాత్రుడు అండ్ బ్రదర్,
11, దక్షిణమాడవీధి, పైలావారు, మదరాసు.
కుంటోలము గ్రాంధి : 1, పారంగపాణికోవిల్, తూర్పుపీరి.
తిరుచినాపల్లి గ్రాంధి : 16, పుగళియపిళ్లైవీధి, తెప్పకుళం, P. O.
అన్ని మందుల షాపులలోను దొరకును.

కామినియా నూనె (రిజిస్టర్డు)

శిరోజములకు మెదడుకు అద్భుతమైన శాస్త్రోక్తమగు తలనూనె.

వెంట్రుకలు రాలిపోవుటను నివారించును. తలను, మెదడును చల్లపరచి, వెంట్రుకల మొదళ్లను గట్టిపరచును. శిరోజములకు అందమును కాంతిని కలిగించి సుగంధ సగిమళము పలవ మనమునకు సౌఖ్యమొసంగి తృప్తిపరచును.

ఓటో దిల్ బహార్ (రిజిస్టర్డు)

ఆకర్షణీయమును ప్రజానురంజకమునగు ఈ వాసనద్రవ్యమును వాడుకొని మీరును మీ సహవాసులును ఆనందమునొందుడు.

మనవారు నొవగుదియందు అనమాన ప్రఖ్యాతిని చిరకాలమునుండి గడించియున్న యీవాసన ద్రవ్యమును కొన్నిబొట్లు మీ చేతుమాటపై చల్లకొనినచో చుట్టు పక్కలనెల్ల మను మను మనోహర వాసనను వెదజల్లును.

శుభ్రమైన, అత్యుత్తమమైన సబ్బులు.

Agents:— Anglo-Indian Drug & Chemical Co. BOMBAY 2.

— పల్లెటూళ్లు —

గ్రామకమిటీలుచేసే విపరీత చర్యలు.

ఈ కమిటీలు పేమిటెయ్యారో ప్రతిమనిషికీ తెలియనివి వద్దుకంగా గురుతు వచ్చుతున్నారు. అది విశేషమే కాని ఊరోగా కొంతమంది గ్రామకమిటివత్యులు రకరకాలుగా శేషాలొల్లితో రాగాలు మేళాలుచేసికొని అవసరమైన ఆహారవస్తువులు గుడ్డిలోలాలు దాటిదాటిపోవ్వే వంటుకోవడం. అదేమిటయ్యా కారికొచ్చేవరకు పిక్కాపట్టడం అపీపడు పోట్లో దొక్కెడు తక్కెడపోవి ఒక గ్లాసోవంత కప్పేవేవరకు వచ్చిపోవడం బాలా జరుగుతున్నవి. కొన్నిచోట్ల పేరేశాలాంటి, కొన్నిచోట్ల పిరేశాలుంటి అహంకారంతో మితిమీరి ప్రవర్తించడం. ఒక్కొచోట ఒక్కొకమిటీమెంబరు ఒక్కొఅవకారంగా అగువడుచున్నారు. పీరి అక్రమాలకు ప్రజాపీడం కాదవహిందనేక 'రామరాజ్యం - రాక్షసరాజ్యం' జరగడం ప్రారంభించారు. ఒక్కొచోట్లో యీ అవకారం అతిదారుచూరుంది.

అనంతపురము: గ్రామ కమిటీవత్యులు చీకట్లో గుడ్డలు పంచుకుంటుంటే రాత్రిదయుత్తిళాన్ల గోంచేవి వారకం-తప్పారవంగలి యింకాతెలియలేదు.—రాపు

తూర్పుగోదావరి: మూడూరికి గుడ్డలు తక్కువగా వచ్చాయాకాని పంచడం సక్రమంగానే వుందంటే.

—ఒకకమ్మ.

మాదూరుపేట: అరవభూమిగారి అధ్యక్షతన యాగంటిగారిని ఆహారకమిటీకి అధ్యక్షులుగా ఎన్నుకొన్నారా? —ఓ. వి

చోడవరం: గ్రామానికిచ్చిన రెండుఆకలపట్టాలు యింక వ్యాగంగాయిచ్చారు: గింజలు రాత్రిపట్టిచ్చిన రేటుకమ్మరుంటే చూస్తూ పూరుకుంటారు? గుడ్డలు మహారాజులు - పేదవాళ్ళకు సమానంగా పంచారా? కొందరు గ్రామకమిటీవత్యులు తంపోమిగోవి దూడం చెయ్యా. —ఒక విప్పకపాతి.

మాంతట్టు: పనంటులో 20 గజాల షర్టింగ్ గుడ్డ పంచిపెట్టాన్నది. దాన్ని చేమిటేశారో అంతు లేదు. కమిటీప్రెసిడెంటుగూడ రొడుక్కున్నట్టుబేదే? —గూని గురవయ్య.

పార్వతీపురం: ప్రజా ప్రతినిధులేవి గ్రామ కమిటీని యేర్పాటుచేసినందుకు రాఘవయ్యదర్శను అంటిస్తూ ప్రజాసంఘం ఒకతీర్మానంచేసింది.

—కా. వెం.

ఉప్పుగుండూరు: మా ఆహార ప్రెసిడెంటుమీద అవసరమైందంతా తర్జనాకండి కమ్యూనిస్టు సోదరులారా. పాపం రుట్టుకుంటుంది. —నాగయ్య.

గుంటూరు: గుడ్డలొచ్చినవుడు గ్రామకమిటీ వచ్చిగిశే యీసారి మీకు లేదంటారు. పేదోళ్ళం ఎట్లయ్యా? —విజయాలు.

రేంగిరి: గ్రామకమిటీ ప్రెసిడెంటు రేషనుషాపు కొచ్చిన మనుషులకు కందులు వగైరాగింజలు ఎన్నిరోజులైనా అమ్మకుండా వుంచమనిచెప్పేవా? చేమి విరంతుకమయ్యా? —కె. కె

మర్తుపూరు: రేషనుకార్డులు తీసికోవి ఉదయం పోతే మధ్యాహ్నం, మధ్యాహ్నంపోతే సాయంత్రం. సాయంత్రంపోతే వుదయం రమ్మంటూరవి వోదలేవి వారు చెప్పుకున్నారు. ఈసంగతి విశ్వమైతే—వాళ్లంతా కూలివాళ్ళకోసే పస్తుకనంగదా?—క్రిష్ణమంటుంటే ఎట్లా ప్రెసిడెంటుగారూ. —మిత్రుడు.

పల్లావల్లి: పక్కెట—గుడ్డలు కొంచం పేదవక్కికిగూడ ఇప్పించండి. వాళ్లు పేద్దెక్కువ తేగలరు? —పిరిపెనుగం.

అగిరిపల్లి: మాకోటా ఇచ్చేందుకు యిందు కూడ పేదలకో ఇస్తారిచ్చాబచేశారు. ఒకాయన కహిమాళా - కమిటీకి ఇచ్చేశారుగుర్తిలా. ఇంకోఆయన నల్లమేకబోతును తెచ్చుకుంటున్నారు. ఈరోజుల్లో హింస చేయగూడదని కమిటీ. మర్య మేము గుడ్డ లేక వస్తున్నాం. —మిచేలను.

పాలచ్చూరు: వర్షాలు - పెద్దపనుగూడ లెక్కచేయక మా కమిటిప్రెసిడెంటు గుడ్డలు, పక్కెర తెప్పించి సక్రమంగా, పంచిపెట్టేశారు. ఊరున్నుచూరి యిరవులు చేస్కోండి. —అరయ్యారు.

కర్నూలు: మా తాలూకాకు పక్కెరకోటా 8 బస్తాలుంటేంది. మనోసంగి దాన్ని 20 బస్తాలు చేయించారు. పుణ్యాత్ములు. —కాపీరన్న.

• • •

రాజమహేంద్రవరం: పుట్టిలమారికి క్రిషరయ్యకు కొంకొర్యారు కమిటీమెంబరు. అయినా అనమంతా బస్సుకొచ్చుకున్నారు. —గూడ.

దొనకొండ: రేషనాదిపోలో కొంతకాలం-పూర్వము పరిగా పుంటున్నదా? కక్కుతెలుసుకొని దూరవయ్యా ఆఫీసర్. —ఆరారి.

ఉదయగిరి

1 శేరిరాత్రి పోలీసువేషనుదాక పోయిన పిల్లాడు మాయమైందే - ఏమివిరిత్రము?

• • •

కావలిమ్యులో మనిషికి రు 1-9-0 లేగరా తీసికోవాల్సిందే? • • •

రోగులు చింతమూరు - బచ్చిరెడ్డిపాలెంగూడ పోతున్నారటనే-ఏమొచ్చింది? —సరాలు.

పెదారికట్ల.

అధికవంట్యాతులుగావుండే వర్తకులు నిరక్షర కుక్షిలయిన మిగతవెగంతు ఆధారవృత్తితో చూడ వసిలేదా? ఇహము - పరము అన్నాడు పెద్దోళ్ళు. —హరిజనుడు.

పగ్గంవల్లె.

రేషనా అయిపోయి వెళ్లైంది. మొల్లిలకక్కడం మామా? —అర్తుడు.

పొమూరు.

మా వూరిచుట్టూ పొమరుచుట్టుకున్నట్టు పిట్ల రుట్టుకోవి రోల్లింగా కోరకాలోవి బిస్కెట్లాక రేషాకు అవస్థపడుతున్నాము. —పీసరు.

చేనిగుంట.

2 శేరిరాత్రి 12 గంటలవ్వకు వన్నకారెడ్డి అప్పారెడ్డి 5 బస్తాలధాన్యం ఇకరతల్లాకు ట్లాకులో అమ్ముకుని తీసుకోపోతుంటే ఆహారకమిటీవాడు పట్టుకొని పోలీసుల కప్పగెప్పారంట. —కాంగ్రెసోళ్లా.

పింజమూరు.

ఉదయగిరికిపోవాలంటే పాసేవియా ఆనర్సీవ్ బడేసామోత్ ఇంటికాక 3 రోజులు తవనుచేసి అగ్నిహోత్రంలో అంత అర్హ్యంవేస్తేగాని రీటీదొరకదట. అవునుమరి అవసానకాలంలో అగువడేటప్పుడు పేజులు. ఆనర్సీను తాకీదుమైపోతుంటే కొంతరతో కొంతం ఓర్చుకోండి. —కాలపాతి.

పెలిగండ్ల.

చంద్రశేఖరావుకంటుంది వాకలోను పొయ్యలేక మోసుకొచ్చారు పరువులు—వాటిలోపుంటే దూది పింజలేషుంటి. హుషార్! —పంజమూరు.

కొత్తమినగల్లు

రేషనుంకా గ్రంధాలయాలు తెరుస్తుంటే మా నాగేశ్వర గ్రంధాలయాన్ని యెప్పుడూ మూసివెయ్యకుండా ఉంచండి! —ఒకరెడ్డి.

సీతారామపురం

రేషనేవాలత్వుడు గారుంటెట్ల రామయ్యగారు చదివోయినవంటుంటి వారి తిలుంతాటికి మా సాయం తూరి. —గాంధీఅనుచర సేవాసంఘం.

రావూరు

ఆదోళ్లుంటు యీరోళ్లుంటు ప్రాకులాడతారేగాని ఈవర్షాలకు పెద్దవలకు రగిరివెట్టుకు పట్టకూడదు కుంటామా అని ఒక పెద్దమనిషిదాన అనుకోగదయ్యా! విశేషకమిటీ యుద్ధబొయ్యింతయ్యా? —రేపోమనిషి.

ఇనమడుగు

పక్కానెంబరుగారు స్వామి యా ఉమా వ్యాపి? తేపి రమణతుంటి సుపోత్సవం ఆనందంగా జరిగింది. —ఆరెడ్డి.

త్యాగబ్రహ్మ శతాబ్దికోత్సవం

ఆంధ్రదేశమంతటా అఖండ నూతనోత్సాహం వెల్లివిరిసింది

కవి, గాయకులు, రామభక్తులు, వేదాంతి, భాషా వేత్త మహాపీయుడు త్యాగరాజ మహాపర్వతాన్ని ఎంతకనరేశాన్ని దాటిందాడు. వారి శతవార్షికోత్సవం తిథి అనుసరి 18 తేది ఆంధ్ర తమిళ విశేషంగేకుండా గాయకలోకమంతా జరిపింది.

ఆంధ్రదేశంలో రాజమండ్రి, బెజవాడ, నెల్లూరు మొదలగు ప్రదేశాల్లో త్యాగరాజ మహోత్సవాలు బ్రహ్మాండంగా జరిగాయి.

గానము భాషాతీతమయింది. గాన విధి జాతివిలేదాయనేమి, అలా విశ్వగానపెట్టుకోలం అవిశేషమని. శక్తిగల భాషాయమైన కీర్తనలను రచించిన త్యాగయ్య కీర్తనలను. కాకృతులను కాపాడడం ఆంధ్రులకర్తవ్యమని రాజమండ్రిలో ఆంధ్ర గానకళావిశారదులు యాభైమంది 18 తేది జరిగిన సభలో ఆస్థిక రాజమన్నార్‌గారు తమ అధ్యక్షోపన్యాసంలో తెలియజేశారు. సభను శ్రీ సంగీత కళానిధి వి. వి. మల్లరాయవ్వగారు ప్రారంభించారు.

"సంగీత ప్రపంచమంతటా త్యాగరాజు, పురందరదాసు, క్షేత్రయ్యలు పూజింపబడుతూ అనే తేజారేదు. అది అర్యాత్మకావంద మొదలే అదర్శప్రాయమైన జగత్తు. అట్టి ఆనందమయ ప్రజాసామ్యస్థానమునే త్యాగరాజ కృషిచేశారు. అని రావ్ బహదూర్ వి. యస్. రామస్వామిశాస్త్రిగారు బెజవాడలో 11 తేది జరిగిన త్యాగరాజ శతవార్షికోత్సవంలో అధ్యక్షత వహిస్తూ అన్నారు. జగద్గురు శ్రీ విధుశేఖరేంద్ర భారతీస్వామి వారు ఈ వుత్సవాన్ని ప్రారంభించారు.

నెల్లూరులో ఆంధ్రనటవారు శ్రీ త్యాగరాజగారి శతవార్షిక మహోత్సవాన్ని జరిపారు. ఆ సందర్భమున మహి పరవకవి మొదట్ల రామకృష్ణయ్యగారు త్యాగరాజమహిమగూర్చి రచించి చదివిన పద్యమాలిని.

కంఠేనాదుమ గాయకుల్ కవులు భక్తగ్రామణుల్ భక్త్య వే
త్తలు ధర్మాత్ములు, దివ్యమహత్త్వము జగద్వంద్యంబెయో పైన, వే
దెలనన్ జూచినఁగాని, నీ కరిణి భక్తి జ్ఞాన వైరాగ్య శే
ఖరులా గానమహాకవిశ్వరుని లోకస్థాంతైన వెక్కొల్పెనే!

నాఁటి కళావిశారదులు నారదుఁ తేమయినాఁడో కాని, కి
ర్దాటక దివ్యగాన కలనా వినవన్నవ నారదుండవై
రాటు 'కృతుల్' వ్రతించిన యశస్వివి. గాయకలోకపాధు వా
క్కూటములా భవత్కృతుల కొల్వులు తీరుగదయ్య నేఁటికిఁ!

అస్మదీయమనుంగ కవితార్థములొల్లవి 'పోతరాజు' దే
దివ్యత - పారమార్థిక పదప్రపత్తి కవితిలా మహా'కృతుల్'
దివ్యవచస్సుచేసిన పవిత్రచరిత్రుఁడు 'త్యాగరాజు'దే
మోక్షతాదృకుల్ గద నమస్కరణార్హులు మానవాళికిఁ!

క్షితిలమునందు తావకి
కృతులందుఁ దుంతూఁగఁడాయు గేయమ్ములు వి
ర్మితమయ్యెనె త్యాగయ్యా!
అతిలోకముగాదె నీ మహత్త్వము స్వామీ!

రవుదీయము శబ్ద బ్ర
హ్మము నీ వళమగుట సత్య. మమ్యంబెపుడే
నమరునె యీ స్వరకల్పన
క్రమపడినంగాని త్యాగరాజస్వామీ!

అకలంకుండగు తావకీన చరణద్వాయంబు కాంక్షించు నా
ట్యకళోపాసన చేయువారలకు - నీ యాకీర్వర శక్తికో
విఁక మాకత్యుదయం బఖండమని యీ యేఁటి మహోత్సాహ పూ
ర్వక రమ్యోత్సవముల్ వెలార్తు మనువారిం త్యాగయోగీశ్వరా!

ఒకమారేయిలేకాదు - నీ స్మరణ మెన్నో వేళ యేండ్లమునఁ ద
స్పక కావింతుడు రక్షిణాపథమునఁ వర్షిల్లు వాగ్గేయకా
రకులా గాయకుడా - భవత్కృతుల యత్రాంత ప్రచారంబు గి
ట్టర మిట్టాడెడి వారికోర్కె కడముట్టంబోదు మమ్మాటికిఁ!

నెల్లూరు ముచ్చట్లు: కొరవ

పెద్దమనిషి. కోవూరు వాసి యుర్రంరెడ్డి కోదండ రామరెడ్డిగారి వడగంటి.

రామయ్య - కమ్యూనిస్టులు.

బ్రంకురోడ్డు గుడ్డందుకాలంవద్ద రామయ్యకు కమ్యూనిస్టులకు జరిగిన వివాదమన్నదు మాత్రమిచిది అక్కడేవున్నారు. అందులో రామయ్య తప్పేమీ లేదు. కమ్యూనిస్టులదేతప్పు

కమీషనరు.

దేరోమెలా 17.11.46 తేదిన 100 ఎస్టాం సమెం టను ముద్రిపాళ్ళిదగ్గర చేలకుదిలినుమన్నట్లు ఇంత వరకు ఇవ్వనట్లు ఒకసిర్యారు మంత్రులవద్దకుపోతూ సాయాపిమటుగూడా వచ్చింది. అవలు చేలకులు ఇవ్వకపోవడానికి కమీషనరుకు అధికారంవుందా?

రామయ్యసభి.

పొర్లమెంటరీ సెక్రెటరి రామయ్యగారిదిగూర్చి మెన్నోవరంగులు వ్యాప్తిలోనున్నవి. అలాంటివి వివేరించేవారు 18 తేది కళాశాలలోజరుగు వరకు హోలుకావలసినదిగా కన్వీనరు శ్రీ కొండ్లపూడి అదిశేషారెడ్డిగారు ఆహ్వానిస్తున్నారు.

కోళ్ల రెగుమ్ము

మనజిల్లాలో యీమధ్య కోళ్ళకు రెగుమ్ము ఎక్కువగావున్నట్లున్నది. వాటికి ముందుగా యినాకులేషాలు చేయిస్తే రెగుమ్ము రాదు. కావికిగాను ఒకిదాక్టరు మద్రాసునుండి వచ్చియున్నారు. 16 తేది మ. 3 గం. నుండి 5 గం. వరకు 18 తేది ఉ. 8 గం. నుండి 11 వరకు మాత్రం నెల్లూరు పెంటివారి ఆస్పత్రిలో వుంటారు. డబ్బుతుగ్గాదిలేదు. వూరికేచేస్తారు.

కేసరి విత్తనాలు

కేసరివిత్తనాలు అగ్రికల్చరల్ ఆఫీసులో 35 శేర్ల బస్తా 14 రూ॥ చొప్పున యిస్తారట.

దినోత్సవాలు.

18 తేది ఆంధ్రరాష్ట్రదినోత్సవం జరపమని, 28 తేది తోమ్ అన్నదినోత్సవం విజయంగరంగా జరపమని, 26 తేది వరదా. ఉత్సవాలుజరుపుకుంటూ స్వాతంత్ర్యదిన ప్రతిజ్ఞతీసికోమని నెల్లూరుజిల్లా కాంగ్రెస్ కోరుచున్నది.

మద్రాసు రాజకీయాలు

వ్యవసాయ మంత్రి దివ్యశ్రీ పిళ్ళాస్వామిగారు అనారోగ్య కారణంచే మంత్రివర్గానికి రాజీనామా పెట్టారు. ఈ మోసపూరితపాత ఎంతమందిని క్రమించేస్తుందో?

• • •

మార్చిలో తిరిగి కాంగ్రెస్ కార్యవర్గాల పార్టీ టికెట్లు ఎలెక్షన్ రాబోతున్నవి. అప్పటివరకు ఈ మంత్రిత్వం వస్తేకాలవని రాజీయత్నాలు అంటున్నాయి.

• • •

18 తేది పార్టీ మీటింగు జరిగింది. మర్యాదపూర్వకమే గూర్చి మాత్రమే అనంపూర్ణంగా వచ్చింది 28 తేదికి తిరిగా వాయిదా వేశారట. అన్ని జిల్లాలకు ఒకేమాట ప్రవేశపెట్టాలని కొందరి వాదం. కాని 3 జిల్లాలు, 4 జిల్లాలు అన్నారని మంత్రుల ఆలోచనలో వున్నారట. మొత్తానికి నెంగల్‌పట్టు, మధురాయ, నెల్లూరు, గుంటూరు ఈ నాలుగు జిల్లాలు మాత్రం తప్పనవి విషయాల్లోనున్నమాట.

• • •

జమీందారీరద్దు తీర్మానమన్నా, వెనకటి ప్రజాకం కమిటీవారి సూచనలనుసరించి బిల్లున్నా జనవరి 30 తేది శాసనసభలో వస్తుందట. అయితే అదిపుల గూర్చిన్నీ, నీటివసతులంగూర్చిన్నీ వెనకటిబిల్లుకంటే ముందడుగే వుంటుందట.

కాని యిది రాజాపుంది శాసనసభ్యులకు రుచించలేదు. జమీందారీరద్దువల్లనే ప్రవేశపెట్టమంటున్నారు. 28 తేది పార్టీమీటింగులో దర్యాప్తుకావచ్చు. ఎస్టేటుల్యాండుఅక్టు చిత్తుబిల్లుగూడా యీవెలాంటిది ప్రచురించవచ్చునని అంటున్నారు.

• • •

గ్రామకమిటీల విషయంలో రామయ్యగారు చేసిన అవకతవకలంగూర్చి వారిదర్యాప్తు గర్తిస్తూ నెల్లూరు జిల్లామంత్రిన్నీ, గుంటూరుజిల్లామంత్రిన్నీ పార్టీకి తీర్మానముతవచ్చినట్లు వదంతిగావున్నది.

ఆంధ్రరాష్ట్రకాంగ్రెస్

హిందూస్థానీ సేవాదళోద్దు వత్యం సమావేశం ఉ॥ 8 గంటకు. కొత్తపేట్ర్రివంపు సా॥ 3 కు. బెజవాడ రాష్ట్రకాంగ్రెసాఫీసులో 20 తేది, రాష్ట్రవిద్యార్థి ఉపసంఘసమావేశం 22 తేది దిల్లీలోను జరుగును.

• • •

ప్రజాపరిషత్తు సమావేశం మరల జనవరి 26 నుండి ప్రారంభంకాగలదు.

పోబిడి చెప్పండి

నెల్లూరు కాపువీధి పంటా మల్లయ్య కుమారుడు ఎట్లాగా, పొట్టిగా, క్రాపు చేసుకొని ? వంట పిల్లవాడు గోపాలుడు.

అందారు మల్లరామిరెడ్డిగారి కుమారుడు, పల్లగా, సన్నగా, క్రాపుచేసికున్న 10 వంట లక్ష్మీవెంకట్రెడ్డిన్ని 15 తేదినుండి కనుబడడంలేదు. దయచేసి ఎవరన్నా పోబిడి తెలిపితే కృతజ్ఞులము. —తల్లిదండ్రులు.

రామయ్యగారు మైకాగనుల్లో భాగం?

—III—

పొర్లమెంటరీ సెక్రటరి పెన్నెలకంటి రామయ్యగారిపీద మరొక కొత్తవిందావార్త వస్తుంది.

నెల్లూరు మైకాకంపెనీ విషయంలో పాత వారికి కొందరద్దుకేయించి కొత్తవారికి ఇప్పించేటట్టుగా అందుకు రామయ్యగారికి 0.2-0 లాగనిచ్చేటట్లు ఒక ఏర్పాటు జరుగుతున్నదనీ—

ఆ రెండవభాగం రామయ్యగారి అంతరంగిక మిత్రులమీద పెట్టారని అక్షరాలా అయినా ఇవ్వనట్లు, అర్థంచేసుకున్నవి ఒక మనిషిద్వారా తెలుస్తున్నది.

ఈ విషయంలో నిజా నిజాలేమిటో రామయ్యగారు వైలబడితే బాగుంటుంది.

—మధ్యస్థ.

పి.ఆర్. కాలేజీవిద్యార్థుల సమ్మె

ఇటీవలలో పి. ఆర్. కాలేజీవిద్యార్థులు కిటెంజి నెయిన విద్యార్థులకొరకు సమ్మెజేయడం, ఆ విషయంలో రాజీనామాలు జరిగింది.

కాని ఈ మధ్య మరల ఎక్స్‌పెరిమేంటేన ఆ ఇద్దరు విద్యార్థులకు నెలకి 10 రూపాయలు జరిమానా, నెలరోజులు సస్పెండుచేస్తూ ప్రిన్సిపాలు ప్రకటించారు. ఈ జరిగిన విషయాన్ని మధ్యవర్తి అన్నారీ, కమిటీకార్యదర్శి ఎ. వి. సుబ్బారెడ్డిగార్లకు విద్యార్థులు చెప్పుకున్నారు. అన్నారీగారు వెళ్ళి ప్రిన్సిపాల్‌గారితో మాట్లాడి వివరంయ్యారు. ఎ. వి. సుబ్బారెడ్డిగారు సంతృప్తిగా అవాలిచ్చారట.

అందువల్ల విద్యార్థులు కిటెంజిచేసిన విద్యార్థులందరిని పబ్లిక్ పరీక్షలుకూడా వ్రాయనివ్వకపోవడం, పై విద్యార్థులపై విధించిన జరిమానా రద్దుచేయువరకు సమ్మెజేయ తలపెట్టి 18 తేదినుండి సమ్మెజేస్తున్నారు. ఈసారి విద్యార్థినులు గూడా పికెటింగ్‌లో పాల్గొంటున్నారు. కాలేజిప్రాంతమంతా పోలీసులతో నిండివున్నది. డిప్యూటీ కలెక్టరు, సర్కిల్ ఇన్‌స్పెక్టరుగారు తిరుగుతున్నారు.

• • •

ఈ రోజు కాలేజీగేట్లకు అడ్డంగా విద్యార్థులు పడుకొన్నారు. మొదటిరోజున్ని ప్రిన్సిపాల్‌గారు అరెస్టుచేయించారు. రెండవ డ్యాయ్ ఎనుకొన్నాడు కాలేజీలు చక్కగా విద్యార్థులు నిండుకొని వుండినారు. ప్రిన్సిపాలుగారు కాలేజీని కాంపరిమిటిరేటుంగా మూసేశారు. విద్యార్థులు బొమ్మనంతా ప్రొటెస్ట్ అరుపుతున్నారు. అరెస్టు చేసినవారిని వదిలేశారు.

—మా. వి.

బొమ్మిరెడ్డిపల్లె

3 తేది పెద్ద వరిజరిగింది. రైతుకాంగ్రెస్ వత్తు దని, రెడ్డి, కోళయ్యగార్లు వరలో పెద్దగామాట్లాడిరి.

—నాగయ్య.

ప్రకటన

రిక్రూటింగు రెజిమెంటు సంఘము, తిరుపతి కనుపరిచిన స్థలములలో ఆ యా తేదీలలో ముసాయదు బంగళాలవద్ద, ఆర్. ఇ. ఏ. ఆర్‌సి. (దక్షిణ) పోల్లాచి రెజిమెంటుకు సిబ్బందులను తీయుచున్నది.

	గ్రామము	స్థలము	తేది
			జనవరినెల సం॥ 47
(1)	విశాఖపట్టణం	ముసాయదు బంగళా	8—9: తేదీలు.
(2)	కాకినాడ	దిదా	8—10: ,,
(3)	రాజమండ్రి	దిదా	11—12: ,,
(4)	ఏలూరు	దిదా	13—14: ,,
(5)	మచిలీపట్టణం	దిదా	15—16: ,,
(6)	గుంటూరు	దిదా	17—18: ,,
(7)	నంద్యాల	దిదా	20—21: ,,
(8)	కడప	దిదా	22—23: ,,

వలాలమునందు చేరుకోదలచువారు పై మదవారించిన మేరకు ఆ యా తేదీలలో ఆ యా స్థలములయందు ఆఫీసునుమ చూడవలెను.

Lt. R. I. N. V. R.
for Lt - Colonel, Recruiting officer

ప్రకటన

నెల్లూరు సబ్ కోర్టులో O. S. 103/46

కిర్లంపూడి జమీందారుగారు } వాదులు
వారివారసులు

ప్రతివాదులు

ప్రతివాదులు జమీందారుగారు వగైరా: ప్రతివాదులు.

ఆయనవల్ల జీవనమ్మంతికి తెలియునట్లనునది యేమనగా:—

పైనిఁజెప్పిన వాదులు ప్రతివాదులమీఁద చేసిన దావాలో దావా యస్టేటును పరిపాలించ గలందులకు గాను తీర్పుగా మరుసు 1—10—46 అగాయతు నిబంధనలు నిర్ణయించినందున మేము పరిపాలనకు యస్టేటును స్వాధీనపరచుకొని మా పరిపాలనలో యుంచుకొని యున్నాము.

పరిపాలనకు యస్టేటు గ్రామాలకు వెంకటాచలపు తరఫున, పరిపాలనకు గ్రామాలు, పరిపాలనకు యస్టేటుకు వెళ్లించవలసిన కిస్తీలు, పన్నులు, రోగత మర్రా రాకీలు వగైరా యావస్తు మాకుగాని మావల్ల నియమించబడిన తరఫున వారికిగాను చెల్లించి రసీదులు పొందవలయును. పరిపాలనకు గ్రామాలు తరఫున పట్టాదారు గ్రామాలు పట్టా, పాలంబోతులు వగైరాలు మావద్దగాని, మా వల్ల ప్రాతమూలకమైన అనుమతి తీసుకొని ప్రవేశించడం గాని, అక్రమదారులుగాని వేయరూదు.

ఎస్టేటు షెడ్యూలు.

నెల్లూరు డి. డి. యిలాకా వెంకటగిరి సబ్ డి. లో చేరిన (1) పెరుమనరంగు హద్దులు: (తూ) మొగిళ్లగుంట తిల్లసెల్లూరియల్ల (ప) బవపహాళెం తిల్ల (వ) అమ్ముతారిపేట. పెనుపెర్తివల్లె గ్రామాలు ఎల్లలు (వు) తొప్పునూరు గ్రామయల్ల.

(2) రిటా సబ్ డి. లో చేరిన మన్నెగుంట గ్రామము హద్దులు: (తూ) వెంకటగిరిసంస్థాన పేట గుంటకెట్టుకు తాంకవారి తానికి తూర్పుగా వెంకటాచలపు పాయ్యే పెద్దబాటహద్దు: (ప) కాకాని సంస్థానంయిలాకా ఎల్లపాంతిహద్దు: ఎత్తిమీదవరకు దిరపినపుమాని కాల్వయేనున్నూ (వ) కాకి పెద్దగుంట పొలిమేరహద్దు.

(3) రిటా సబ్ డి. లో చేరిన వెంకటగిరిసంస్థానం మురిపేటు కంట్రిక వరప పెద్దగుంట వరప కాకి పెద్దగుంటకు హద్దులు: (తూ) బవపయ్యగుంట ఎల్ల (ప) మన్నెగుంటగ్రామం ఎల్ల (పశ్చిమం) (వు) యేరు.

(4) రిటా సబ్ డి. లో చేరిన బవపయ్యగుంట వరప పావమాంబాపురంనకు హద్దులు: (తూ) పొగంటల్లకంట్రిక యల్లచెర్వులోతట్టు దరయున్నూ పరపాలవయున్నూ (ప) కాకహస్తి సంస్థానంఎల్లలు (వు) బవపయ్యగుంట తెరువుపట్టాలు.

(5) రిటా సబ్ డి. లో చేరిన పూలరంగనివల్లె వరప పొగంటల్లకంట్రిగ గ్రామంనకుహద్దులు: (తూ) బవగలూరు యేరివాఱ. (ప) కాకహస్తి సంస్థానం యిలాకా పొలిమేర యెల్లరాళ్లు (వ) బవపయ్యగుంట గ్రామపొలిమేర (వు) అగ్రహారపిమువారి కంట్రిగ పొలిమేర.

(6) రిటా సబ్ డి. లో చేరిన అంగాలవల్లె గ్రామమునకు హద్దులు: (తూ) కర్లగుంట, తొప్పునూరు. పెల్లూరు గ్రామమాంయిల్లలు (ప) పెల్లూరుయల్ల (వ) బంగారుపేటయల్ల (వు) పీరకుమార యూవ సముద్రం.

(7) రిటా సబ్ డి. లో చేరిన అగ్రహారపిమువారి కంట్రిగ వరప గొల్లపాడుగుంటకు హద్దులు: (తూ) మామిడిగుంటయేరు (ప) పూలరంగనివల్లె (వ) బవపయ్యగుంట, కాపాపారితోటయల్లలు (వు) ఏరు.

(8) రిటా సబ్ డి. లో చేరిన వెంకటగిరిసంస్థానం కాపాపారి కాలవకుహద్దులు: (తూ, ప) బవపయ్యగుంట గ్రామం (వ) కాకిపెద్దగుంటకాలవమామిడి తోట (వు) యేరు.

(9) చిత్తూరు డి. డి. యిలాకా కాళహస్తి సబ్ డి. లో చేరిన పేటగుంటగ్రామమునకుహద్దులు: (తూ) గొల్లపెట్రివేసు (ప) వరదలగుంట హద్దు: (వ) పేరగుంట వరప ఎదమదిమానువుంటే రవిటిగుంట (వు) వెంకటగిరిసంస్థానం పరిహద్దు.

పైగ్రామాలలోని పుంజ, పట్ట, తోట, పొరంబోకు భూములు, అరవులు, కొంపలు, పెరువులు గుంటలు, వరపాలవలు, కళంకాలవలు కొండలు, యేరులు, వాగులు, వాపులు, అడవులు, గనులు ఇవన్నీ తానాతాన వ్యక్తిమీద వగైరాపేరా సర్వ హక్కులుఅతోటి.

గుమాస్తా కావలెను

ఎస్టేటు గ్రామాలలో గురించి పరిపాలన విషయములో మంచి అనుభవము గలిగి ఆకొంటింగు, సమాజి వగైరా విషయములు తెలిసిన ఒక గుమాస్తా కావలెను. క్వాలిఫికేషన్లతోనూ, వెతతనూ ఎంత కావలసినదీనీ, అనుభవమైనదో ఎంత క్యాసు తామీను రిపోర్టు చేయుగలిగినదీనీ తెల్పుతూ తరి కాస్తుంది 26—1—47 రిలోగా రిటర్నులో ఏకక్కరి ఆఫీసుకైనను పోస్టులో పంపవలెను

కె. యం. కృష్ణమూర్తి- అడ్వకేటు.
మొహమ్మద్ ఆర్. ఎ. అన్సారీ. అడ్వకేటు.
కాళహస్తి కాలూకా
ముచ్చివోలుపిర్కా జమైనమహాసభ

18-1-47 తేది మధ్యాహ్నం సైమహాసభ జరుగుతుంది. మధ్యాహ్నమే గౌరవ్యక్తిత సహాయతు దర్శనం వెంకటరామయ్యగారి ప్రారంభిస్తారు. అన్ని పార్టీవారు. పీర్ల గురువారంమున్నను ప్రముఖులు ఉపన్యసింతురు. ఎల్లరునువచ్చి సభను జయప్రదం చేయుంది.

—అధ్యక్షవెంకటం.

యేకులు అప్పుబడును

ఏనుగు, కడుక్లు, రాళ్ళమీద నరపా చేయు బడును. వరికినమాట వేయించిపెట్టబడును.

వివరములకు: బిట్టు శ్రీరాములు శెట్టి, కాళహస్తి పట్ట - నెల్లూరు.

ప్రకటన

నా అవిభక్త కమ్మమాను శేటి జమీందారుల కంక రయ్య 1930 సం॥కో యేబాటి పుత్రసంతతి లేకుండా పోయినదానా త్రాయిపుంజాను దత్తిరోజినాను. ఆయన నేను పద్మిహతవారుమను. ఆయనభార్య పేరుతో లక్ష్మమ్మ చెన్నపట్టణపరిధి కలదై నాయితుకలేదనే ఆయన ఆస్తిని కల్పిత పేరునామా అరదుపుమీద విక్రయించి దలచుచున్నది. కొంత విక్రయించినదని తెలుస్తున్నది. కాని కొనినవారుగాని యితరు కొన దలంచినవారుగాని నాకు తెలుపనిదే కొనినయెడల నేను ఉత్తరోత్తరా అదువలోని యావస్తు దర్యాప్తు నున్ను జవాబుదారుడై యుండరని తెలుపుకొన వలెను.

ఇట్లు
యిమకవల్లి వెంకటమయ్య
నెం 8 రు మింట్ మెట్టవారుమునాడు పేరి
పాత వాంపేట : మ. రి. మద్రాసు.

D. C. M. 80.

సూపరు ఫాస్ ఫేట్లు వేసిన దీ చెరకుపంట



మీరే పరీక్షచేసి చూడండి. మీపొలానికి డి. సి. యమ్. సూపర్ ఫాస్ ఫేట్లువేసి మీచెరకుపంట ఎంతబాగా పెరుగుతుందో ఎంతత్వరగా పక్వానికొస్తుందో గమనించండి. ఏటేటా ఒకే రకంచేసిన భూమినుంచి పోయే సారాన్నే డి. సి. యమ్. సూపర్ ఫాస్ ఫేట్లు తిరిగి జమచేస్తాయి.

డి. సి. యమ్. సూపరు ఫాస్ ఫేట్లు అత్యుత్తమమైన ఎరువులేకాక, వరి, గోధుమ, టీ, కాఫీ, పొగాకు, రబ్బరు, చెరకు, బంగాళాదుంపలు, పళ్లు, కూరగాయలు, జనుము, పొన్న మొదలైనవి వంటి పంటభూములకు ముఖ్యంగా పనికివస్తాయి.

మా భూమిని తిరిగి సారవంతంగా చేయటానికి

డి సి యమ్

సూపరు ఫాస్ ఫేట్లు

మీ భూమిని సారవంతంగా చేయటానికి డి. సి. యమ్. సూపర్ ఫాస్ ఫేట్లు.

సూపర్ ఫాస్ ఫేట్ల ప్రయోజనాలు, వెలలు మొదలైన వివరాలకు:

డి. సి. యమ్. కెమికల్ వర్క్స్, పోస్టుబాక్సు నెం 211 నజాఫర్ రోడ్డు, ఢిల్లీ

ఎస్టేటు షెడ్యూలు.

నెల్లూరు డి. డి. యిలాకా వెంకటగిరి సబ్ డి. లో చేరిన (1) పెరుమనరంగు హద్దులు: (తూ) మొగిళ్లగుంట తిల్లసెల్లూరియల్ల (ప) బవపహాళెం తిల్ల (వ) అమ్ముతారిపేట. పెనుపెర్తివల్లె గ్రామాలు ఎల్లలు (వు) తొప్పునూరు గ్రామయల్ల.

(2) రిటా సబ్ డి. లో చేరిన మన్నెగుంట గ్రామము హద్దులు: (తూ) వెంకటగిరిసంస్థాన పేట గుంటకెట్టుకు తాంకవారి తానికి తూర్పుగా వెంకటాచలపు పాయ్యే పెద్దబాటహద్దు: (ప) కాకాని సంస్థానంయిలాకా ఎల్లపాంతిహద్దు: ఎత్తిమీదవరకు దిరపినపుమాని కాల్వయేనున్నూ (వ) కాకి పెద్దగుంట పొలిమేరహద్దు.

(3) రిటా సబ్ డి. లో చేరిన వెంకటగిరిసంస్థానం మురిపేటు కంట్రిక వరప పెద్దగుంట వరప కాకి పెద్దగుంటకు హద్దులు: (తూ) బవపయ్యగుంట ఎల్ల (ప) మన్నెగుంటగ్రామం ఎల్ల (పశ్చిమం) (వు) యేరు.

(4) రిటా సబ్ డి. లో చేరిన బవపయ్యగుంట వరప పావమాంబాపురంనకు హద్దులు: (తూ) పొగంటల్లకంట్రిక యల్లచెర్వులోతట్టు దరయున్నూ పరపాలవయున్నూ (ప) కాకహస్తి సంస్థానంఎల్లలు (వు) బవపయ్యగుంట తెరువుపట్టాలు.

(5) రిటా సబ్ డి. లో చేరిన పూలరంగనివల్లె వరప పొగంటల్లకంట్రిగ గ్రామంనకుహద్దులు: (తూ) బవగలూరు యేరివాఱ. (ప) కాకహస్తి సంస్థానం యిలాకా పొలిమేర యెల్లరాళ్లు (వ) బవపయ్యగుంట గ్రామపొలిమేర (వు) అగ్రహారపిమువారి కంట్రిగ పొలిమేర.

(6) రిటా సబ్ డి. లో చేరిన అంగాలవల్లె గ్రామమునకు హద్దులు: (తూ) కర్లగుంట, తొప్పునూరు. పెల్లూరు గ్రామమాంయిల్లలు (ప) పెల్లూరుయల్ల (వ) బంగారుపేటయల్ల (వు) పీరకుమార యూవ సముద్రం.

(7) రిటా సబ్ డి. లో చేరిన అగ్రహారపిమువారి కంట్రిగ వరప గొల్లపాడుగుంటకు హద్దులు: (తూ) మామిడిగుంటయేరు (ప) పూలరంగనివల్లె (వ) బవపయ్యగుంట, కాపాపారితోటయల్లలు (వు) ఏరు.

(8) రిటా సబ్ డి. లో చేరిన వెంకటగిరిసంస్థానం కాపాపారి కాలవకుహద్దులు: (తూ, ప) బవపయ్యగుంట గ్రామం (వ) కాకిపెద్దగుంటకాలవమామిడి తోట (వు) యేరు.

(9) చిత్తూరు డి. డి. యిలాకా కాళహస్తి సబ్ డి. లో చేరిన పేటగుంటగ్రామమునకుహద్దులు: (తూ) గొల్లపెట్రివేసు (ప) వరదలగుంట హద్దు: (వ) పేరగుంట వరప ఎదమదిమానువుంటే రవిటిగుంట (వు) వెంకటగిరిసంస్థానం పరిహద్దు.

పైగ్రామాలలోని పుంజ, పట్ట, తోట, పొరంబోకు భూములు, అరవులు, కొంపలు, పెరువులు గుంటలు, వరపాలవలు, కళంకాలవలు కొండలు,

Printed and Published by N. V. Rama Naidu, at the Zamin Ryot Power Press, Danduvari Street, Nellore.